Estd. 1938

# ఆంధ్రప్రభ

Andhraprabha Journalism first!

స్మార్ట్ ఎడిషన్

Evening 5 pm

తెలంగాణ • ఆంధ్రప్రదేశ్

మంగళవారం 24-10-2023



డాక్టర్ గారు.. ఆ అమ్మకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ రాత్రి ఒక్కపూట జర జాగ్రత్తగా చూసుకోండి.. ఇవ్వాల పండుగ కదా, కార్డియాలజిస్టులు ఎవరూ అందుబాటులో లేరు.. ఈ ఒక్క పూట ఇబ్బంది లేకుండా చూస్తే మార్నింగ్ కల్లా డాక్టర్లు అందుబాటులోకి వచ్చేలా చూద్దాం.. నేను ఇద్దరు ముగ్గురికి కాల్ చేశాను. దసరా పండుగకు వెళ్లారు. ఎవరూ అందుబాటులో లేరు.

బ్రదర్.. నువ్వేమీ టెన్షన్ పడకు.. డాక్టర్‌తో నేను అంతా మాట్లాడాను. ఈ రాత్రికి ట్రీట్‌మెంట్ కొనసాగిద్దాం.. ఇబ్బంది లేకుండా డాక్టర్ చూస్తారు. ఉదయంకల్లా మనం వేరే డాక్టర్లతో హార్ట్ ఆపరేషన్‌కి కావాల్సిన ఏర్పాట్లు చేద్దాం..

## అర్ధరాత్రి వేళ.. ఆపద్బాంధవుడు!

ఓ జర్నలిస్టుకు ఎదురైన స్వీయ అనుభవం

- మంత్రి జగదీష్ రెడ్డి ఔదార్యం
- ఆసుపత్రి పనికి స్పందించిన వైనం
- పండుగనాడు అర్ధరాత్రి జరిగిన యదార్థ ఘటనకు అక్షర రూపం..



2లో..



4లో..

## కమలంలో.. కయ్యం!

రగిలిపోతున్న బీజేపీ సీనియర్లు

- అభ్యర్థుల తొలి జాబితాలో పేర్లు రాక గరం గరం
- పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్న పలువురు నేతలు
- మహబూబ్ నగర్ లోక్‌సభ బరిలో ఇద్దరు సీనియర్లు

టికెట్ దక్కక పోవడంతో నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి రాజీనామా

- నేడో, రేపు పార్టీ వీడనున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- టికెట్ కేటాయింపుపై అసంతృప్తిగా ఉన్న వివేక్
- డీకే అరుణ పోటీచేయడమూ కష్టమే..
- అలకబూనిన అధికార ప్రతినిధి రాకేశ్



తెలంగాణ బీజేపీ అగ్రనేతల్లో కొందరు పార్టీ అధినాయకత్వంపై రగిలిపోతుండగా పలువురు పార్టీ వీడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది.పార్టీ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాలో కీలకమైన తమ పేర్లు లేకపోవడంతో నేతలు అగ్గిమీద గుగ్గిలమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ బీజేపీలో కీలక నేతలుగా భావిస్తున్న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీ లు వివేక్ వెంకటస్వామి, జితేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్ తదితరులు ఢిల్లీ పెద్దలపై గుర్రుగా ఉన్నట్టు చెబుతున్నారు. పార్టీలో తమకు ఎటువంటి ప్రాధాన్యం దక్కడం లేదని ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాము కోరిన నియోజకవర్గాల్లో కాకుండా సంబంధం లేని చోట్ల టికెట్లను ఇస్తామని చెప్పడం దేనికి సంకేతమని నిలదీస్తున్నట్టు సమాచారం.

- ఆంధ్రప్రభ బ్యూరో, హైదరాబాద్



## ప్లీజ్.. కమ్ వన్స్!

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం..

- డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ అనే అంశంపై ప్రసంగించే చాన్స్
- తెలంగాణలో జరిగిన అభివృద్ధి ఇతి వృత్తాన్ని వివరించనున్న కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు యూకేలోని ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందింది. ఈ నెల 30న యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో 'డెవలప్‌మెంట్ ఎకనామిక్స్' అనే అంశంపై ఆమె ప్రసంగించనున్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణను గుర్తించిన లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్‌ఫర్డ్ యనివర్సిటీలో కీలకోపన్యాసం ఇవ్వడానికి కవితను ఆహ్వానించింది. తెలంగాణ స్థితిగతులు మార్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై డెవలప్మెంట్ కీలకోపన్యాసం చేయాల్సిందిగా ఆహ్వాన లేఖలో వర్సిటీ కోరింది.

## స్వామీ.. నిజం గెలిపించు!

తిరుపతి వెంకన్నకు మొక్కులు

- చంద్రబాబు కోసం భువనేశ్వరీ యాత్ర
- నిజం విజయం కోసం నారావారి పల్లెలో పూజలు

నిజం గెలవాలి అనే నినాదంతో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటన ప్రారంభమైంది. తిరుమల తిరుపతిలో మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీవారిని దర్శించుకుని.. నారావారిపల్లెకు వెళ్లారు. అక్కడ పెద్దల సమాధుల వద్ద పూజలు చేసి, ఆ తర్వాత ఈ మధ్య చనిపోయిన చంద్రబాబు అభిమానుల కుటుంబాలను పరామర్శిస్తారు.

వివరాలు 4లో..





## నిజం గెలిస్తే బాబు జైల్లోనే!

నారా భువనేశ్వరికి మంత్రి రోజా కౌంటర్

- శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో చిట్‌చాట్

నిజంగా నిజం గెలిస్తే చంద్రబాబు జీవితాంతం జైలులోనే ఉంటారని, ఆయనతో సహా లోకేష్, భువనేశ్వరీ కూడా జైలుకు వెళ్ళే అవకాశం ఉందని ఏపీ మంత్రి ఆర్.కే.రోజా అన్నారు. తిరుమలలో మంగళవారం శ్రీవారిని దర్శనం తర్వాత మీడియాతో మాట్లాడారు.

వివరాలు 4లో..

కొట్టుకోవడానికి కర్రలు రెడీ!

## ఇవ్వాళే.. కర్రల సమరం

ఉత్సవానికి సిద్ధమైన దేవరగట్టు

- వెయ్యి మంది పోలీసులతో ప్రొటెక్షన్
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం



4లో..

## తమిళనాడులో ఘోరం

రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

టాటా సుమోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

4లో..

తమిళనాడు తిరువన్నమలైలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. అందన్‌పూర్ బైపాస్ రోడ్డులో టాటా సుమోను ఓ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరో 14 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.



## మేడిగడ్డలో సేఫ్టీ చెకింగ్

మేడిగడ్డకు చేరుకున్న కేంద్ర జలవలనరుల సంఘం

4లో..

- సేఫ్టీ అథారిటీ అనిల్ జైన్ నేతృతంలో ఆరుగురు సభ్యుల కమిటీ
- స్థానిక ఇంజనీర్లు ఎల్ అండ్ టీ అధికారులతో సమీక్ష.. పలు వివరాల సేకరణ
- అనంతరం మేడిగడ్డలోనీ 15- 21 ఫిల్లర్లను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు
- లక్ష్మీ బ్యారేజ్ లోని గేట్లు ఎత్తి 10టీఎంసీల నీరు విడుదల
- పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి కేంద్రానికి సమర్పించనున్న బృందం

కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం మేడిగడ్డకు కేంద్ర జల వనరుల సంఘం చేరుకుంది. సేఫ్టీ అథారిటీ అధికారి అనిల్ జైన్ నేతృతంలో ఆరుగురు సభ్యుల కమిటీ స్థానిక ఇంజనీర్లు, ఎల్ అండ్ టీ అధికారులతో సమీక్ష జరిపింది. ప్రాజెక్టు భద్రత వివరాలను సేకరించారు. మేడిగడ్డ లోనీ 15,21 ఫిల్లర్లను కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతర లక్ష్మీ బ్యారేజీ గేట్లు ఎత్తి 10 టీఎంజీల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు భద్రతాంశాలపై పూర్తిస్థాయి నివేదికను ఈ కమిటీ బృందం కేంద్రానికి సమర్పించనున్నది.

